PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్ సంపుటి : 02 సంచిక : 19 సోమవారం, ఆగస్టు 17 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES

* NEWS PAPER * DK ADS & PROMOTIONS
* NEWS CHANNEL * DK PRINTERS
* DK GRAPHICS * DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

## హైదరాబాద్ సిటీ పోలీస్‌లో పోస్టులు భర్తీ

### 150 స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ




హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 150 స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అధికారులు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. మాజీ సైనికులు, మాజీ పారామిలిటరీ బలగాలు, రిటైర్డ్ పోలీసు సిబ్బంది ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.150 స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులు : నిబంధనల ప్రకారం, హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 150 స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు మాజీ సైనికుల వయస్సు 58 సంవత్సరాల లోపు ఉండాలి. ఈ నేపథ్యంలోనే రిటైర్డ్ పారామిలిటరీ, పోలీసు సిబ్బంది పదవీ విరమణ పొందిన రెండేళ్లలోపు వారై ఉంటేనే అర్హులు. వీరికి గరిష్ఠ వయోపరిమితి 62 ఏళ్లు ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.26,000 చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తారు.అప్లై చేసుకునేందుకు ఈ పత్రాలు తప్పనిసరి : ఈ ఉద్యోగాలకు ఆసక్తి గల అభ్యర్థులు డిశ్చార్జ్ లేదా రిటైర్మెంట్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. దీనితోపాటు అప్లై చేసుకునేందుకు ఆధార్, పాన్ కార్డ్, ఎస్‌బీఐ బ్యాంక్ పాస్‌బుక్, ఓటరు ఐడీ, కుల ధృవీకరణ పత్రం, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు అవసరం ఉంటుంది. వీటిలో డ్రైవర్ పోస్టులకు అప్లై చేయాలనుకునేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాల ఒరిజినల్, జిరాక్స్ కాపీలను తీసుకువెళ్లాల్సి ఉంటుంది.అక్కడే అప్లై చేసుకోవాలి : దీనికోసం అప్లై చేసుకునేందుకు ఆన్?లైన్? విధానం అందుబాటులో లేదు. వీటిలో ఆఫ్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. దీనికోసం అర్హులైన వారు హైదరాబాద్, పెట్లబుర్జ్‌లోని సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న ఎస్?పీవో కార్యాలయాన్ని సందర్శించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు స్వయంగా హాజరై అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులు సమర్పించడానికి ఆగస్టు 25వ తేదీ చివరి రోజు. ఆరోజు సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అర్హులైన వారు వీలైనంత త్వరగా అప్లై చేసుకోవాలని అధికాలు విజ్ఞప్తి చేశారు.

## డెడ్ డ్రాప్ గంజాయి కేసులో వెలుగులోకి సంచలన విషయాలు



**హైదరాబాద్, ఆగస్టు 16 :** డెడ్ డ్రాప్ గంజాయి కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా ఉంటూ బొల్లా కిరణ్ బ్రదర్స్ గంజాయి దందాకు తెరదీసినట్లు ఈగల్ అధికారులు గుర్తించారు. క్యాటరింగ్ బాయ్స్‌ను సరఫరా చేసే ముసుగులో బొల్లా బ్రదర్స్ గంజాయి దందా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ముగ్గురు బొల్లా బ్రదర్స్ చోరీల కేసులో సమాచారం ఇవ్వడంతో నిందితులను అరెస్ట్ చేశారు. ఇలా పోలీసులతో దోస్తీ పెంచుకొని గంజాయి దందాకు బొల్లా బ్రదర్స్ ప్లాన్ చేసినట్లు సమాచారం.ఈగల్ ఫోర్స్ బొల్లా బ్రదర్స్ ఇంటిపై దాడులు చేసిన సమయంలో కానిస్టేబుల్స్ ఇంట్లోనే కల్లు పార్టీలో ఉన్నట్లు గుర్తించారు. కానిస్టేబుల్స్‌ను మందలించి అక్కడ నుంచి ఈగల్ టీమ్ అధికారులు పంపించారు.


## 'మోదీ హింసాత్మక పాలనకు ఎదురు నిలిచిన యువత'



**న్యూ ఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ సహా వివిధ పరీక్షల అక్రమాలపై ఆందోళనలకు దిగిన విద్యార్థులపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, అధికారాన్ని ప్రశ్నిస్తూ నిలబడిన భారత యువత ధైర్యం, పట్టుదలను కొనియాడారు. ముఖ్యంగా ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థినులు ఎదుర్కొన్న వేధింపులు, దూషణలు, హింసను ప్రస్తావిస్తూ వారికి తన మద్దతు ప్రకటించారు. విద్యార్థులతో ఇటీవల నిర్వహించిన సమావేశానికి సంబంధించిన వీడియోను రాహుల్ గాంధీ ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు.'జవాబుదారీతనం కోసం పోరాడుతూ, మోద హింసాత్మక పాలనకు ఎదురు నిలిచిన భారత యువత ధైర్యం, స్థైర్యం ప్రశంసనీయం. శాంతి, ప్రేమ, హాస్యాన్ని ఆయుధాలుగా చేసుకుని యువత తమ గళాన్ని వినిపించింది. అధికారాన్ని ప్రశ్నించడం, తమ హక్కుల కోసం నిలబడటం ప్రజాస్వామ్యంలో కీలకం. బీజేపీ కార్యకర్తల నుంచి దురుసు ప్రవర్తన, మాటల దాడులు, హింసను ఎదుర్కొన్నప్పటికీ విద్యార్థినులు వెనక్కి తగ్గలేదు. కొంతమందిని ప్రధాని మోదీకి క్షమాపణ చెప్పే పరిస్థితికి కూడా నెట్టారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న ప్రతి ఒక్క యువతిపై తనకు గర్వంగా ఉంది. ఇక వారి గొంతులను ఎవరూ అణచలేరు. విద్యార్థులు తమ సమస్యలను బహిరంగంగా చెప్పుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

## విశాఖ విమానాశ్రయం నుంచి విమానాలు నిలిపివేత

**విశాఖ:** ప్రతి ప్రాంతానికి ఒక చరిత్ర ఉంటుంది. అంతేకాకుండా, దానితో ముడిపడి ఉన్న ప్రత్యేక అనుభవాలు, అనుభూతులు ఉంటా యి. ఒక ప్రదే శం ఇకపై అక్కడ ఉండదని హఠా త్తుగా తెలిస్తే. తలచుకుంటూనే మనస ంతా ఏదోలా ఉంది కదూ. ఇదంతా విశాఖ విమానాశ్రయం గురించే. ఎందుకంటే దీనికి 80 సంవత్సరాల చరిత్ర ఉంది. నేటి అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్ సేవలు సమాప్తం కానున్నాయి. దీంతో ఈ విషయాన్ని కొందరు నగరవాసులు జీర్ణించుకోలేకపోతు న్నారు. అంతలా వారికి దానితో పెనవేసుకుపోయింది.1941లో రెండో ప్రపంచ యుద్ధ సమయంలో విశాఖ ఎయిర్ పోర్ట్‌కి పునాది పడింది. రాయల్ ఇండియన్ ఎయిర్‌ఫో ర్స్ అవసరాల కోసం బ్రిటిష్ పాలకు లు ఈ ఎయిర్ ఫీల్డ్ నిర్మించారు. 'వింటేజ్ ఆర్కిటెక్' ముప్పిడి కుటుంబానికి రన్ వే నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. 45 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఎత్తైన గుట్టలతో నిండిన ప్రాంతాన్ని వేగంగా చదును చేసి అనుకున్న సమయానికంటే ముందే రన్‌వే నిర్మించి ఇచ్చారు.తొలి పౌర విమాన




రాకపోకలు (సివిల్ ఆపరేషన్స్) 1954లో ప్రారంభం కాగా నాడు రాకపోకలకు చాలా తక్కువగా అనుమతులిచ్చారు. పూర్తిస్థాయి వాణిజ్య విమాన సర్వీసులు 1981లో మొదలయ్యాయి. అప్పటి నుంచి పూర్తి సివిల్ ఎయిర్‌పోర్టుగా ఆపరేషన్స్ ప్రారంభమయ్యాయి. వ్యూహాత్మక భద్రతా కారణాలతో 1986లో భారత నావికాదళం చేతిలోకి ఈ ఎయిర్‌పోర్ట్ వెళ్లింది. 1991లో దీనికి 'ఐఎన్ఎస్ డేగ' అని నామకరణం చేశారు. అప్పటి నుంచి నేవీ నియంత్రణలో ఉంటూ పౌర విమాన సర్వీసులు నడుపుతున్నారు.

## రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క- సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం

- మేడారం వనదేవతల సమక్షంలలో చేయూత పింఛన్లకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- పలువురు మహిళలకు కొత్త పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన సీఎం
- హ్యామ్ రోడ్ల పైలాన్‌ను ఆవిష్కరించిన రేవంత్

**హైదరాబాద్:** వనదేవతలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి, రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క- సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. చదువు ఒక్కటే ఉద్యోగాన్ని ఇవ్వదని, స్కిల్స్ కూడా నేర్చుకోవాలని, ఇంటర్ తర్వాత విద్యార్థులు స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. నైపుణ్యం ఉన్నవారికి జర్మని, జపాన్, కొరియాలో మంచి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులకు జర్మని, జపాన్, కొరియన్ భాషలు నేర్పిస్తామని తెలిపారు.సమీకృత కలెక్టరేట్ ప్రారంభం : ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన భాగంగా ములుగు జిల్లాలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం ఆవిష్కరించిన సీఎం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని మంత్రులతో కలిసి పరిశీలించారు. సీఎం సమక్షంలో కలెక్టర్ హేమంత్ బోర్ఖడే కొత్త కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ హేమంత్‌ను ఆయన సీట్లో కూర్చోబెట్టిన ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.వనదేవతలను దర్శించుకున్న రేవంత్ రెడ్డి : అంతకు ముందు ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. పూజారులు గిరిజన సంస్కృతి, సంప్రదాయాల నడుమ డోలు వాయిద్యాలతో ఆలయ ప్రాంగణంలోకి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. వనదేవతలకు నిలువెత్తు బంగారం, చీర,



సారె, పసుపు, కుంకుమలను సీఎం రేవంత్ సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వన దేవతల సమక్షంలో సీఎం, మంత్రులకు సీతక్క రాఖీలు కట్టారు.

## ఖాళీగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేస్తాం

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. కామారెడ్డిలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన తర్వాత ములుగు, హనుమకొండ జిల్లాల్లో పర్యటిం చనున్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం చేరుకొని వనదేవతలని దర్శించుకోనున్నారు. ఆలయ గద్దెల పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించనున్నారు. రూ.151 కోట్లతో చేపట్టిన పనుల పురోగతిపై ఆరాతీయనున్నారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుని వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. హనుమకొండలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు.'అన్ని ప్రభుత్వ శాఖల్లో విడతలవారీగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తాం. విడతలవారీగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టే బాధ్యత నాది. మాయ మాటలు నమ్మి యువత మోసపోవద్దు. పోటీ పరీక్షలకు సన్నద్ధమై భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి. ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు




భర్తీ చేశాం. కానిస్టేబుల్ పోస్టులకు విడతలవారీగా నోటిఫికేషన్లు ఇస్తాం. ఖాళీగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేస్తాం' – రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి'ఇవాళ పదేపదే బావ బావమరిది శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సెప్టెంబరు లో శాసనసభ సమావేశాలు పెడుతున్నాం బావా బావమరిది రావాలి. బావా బావమరిది, మామను కూడా తీసుకురావాలి. సీఎంగా, కేంద్రమంత్రిగా చేసిన కేసీఆర్ అనుభవం, సలహాలు మాకు కావాలి.

## 'వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ అవమానించింది



**న్యూ ఢిల్లీ :** జాతీయ గేయం వందేమాతరంను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఈ గేయాన్ని రచించిన బంకిం చంద్ర చటోపాధ్యాయతోపాటు దేశ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్ చిత్తోర్‌గఢ్‌లో జరిగిన ఓ సభలో పాల్గొన్న అమిత్ షా, శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం గేయాన్ని మధ్యలోనే ఆపేయాలని సోనియా కోరినట్లు ఆరోపించారు. ఆ దృశ్యాలను దేశమంతా టీవీల్లో చూసిందన్నారు.వందేమాతరాన్ని పాడినందుకు స్వాతంత్ర్య సమరయోధులు తూటాలు, లాఠీ దెబ్బలను తిన్నారని, జైలు పాలయ్యారని అమిత్ షా గుర్తు చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే హస్తం పార్టీ వందేమాతరం గేయాన్ని మరిచిపోయిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచిన తర్వాత ఎర్రకోటతో పాటు జెండా ఆవిష్కరణ జరిగిన అన్ని చోట్లా వందేమాతరం ఆలపించారని తెలిపారు. "సోనియా జీ, 140 కోట్ల మంది ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారు. మీరు చేసిన ఈ పాపాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు. 'వందేమాతరం' గేయాన్ని అసంపూర్ణంగా వదిలేయాలని ఎవరైనా ఎలా ఆలోచించగలరు? కాంగ్రెస్ పార్టీ దీనికి సిగ్గుపడాలి" అని అన్నారు.

## ఆటోడ్రైవర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ .. రూ.1.5 లక్షల ఆర్థిక సాయం



**హైదరాబాద్, ఆగస్టు 16 :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్ ఆటోలను ఈవీలుగా మార్చేందుకు.. తెలంగాణలో ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకాన్ని అమలు చేయనుంది. ప్రభుత్వ నిర్ణయంతోప్రాంతంలో 18,766 ఆటోలకు ప్రయోజనం లగనుంది. రెట్రోఫిట్‌మెంట్ లేదా కొత్త ఈవీ ఆటోల కొనుగోలుకు రూ.1.5 లక్షల సాయం అందజేయనుంది. ఆటో రిక్షాలను ఈవీలుగా మార్చి ఈ పథకానికి రూ.200 కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించనుంది. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణతోపాటు.. ఆటో డ్రైవర్ల తగ్గింపు లక్ష్యంగా ఈ పథకాన్నితెంగాణ సర్కార్ అమలు చేయనుంది.

# సీతారామ ప్రాజెక్టు పరిశీలనకు సిపిఎం ఉమ్మడి జిల్లా నాయకత్వం

- సీతారామ, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులపై వాస్తవా లను వెల్లడిస్తాం
- అబద్దాలతో రైతులను మోసం చేస్తున్న మంత్రులు
- విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ఈనెల 18వ తేదీన సీతారామ, సీతమ్మ సాగర్ ప్రాజెక్టుల వద్ద సిపిఎం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం పర్యటన ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్ లో ఆది వారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామ కాలువ ద్వారా 7.89 లక్షల ఎకరాలకు సాగునీరిస్తామని చెప్పిన మంత్రి తుమ్మల మాటలు మళ్ళీ అవా స్తవంగా మారాయన్నారు. మంత్రుల మాటలు నమ్మి నార్లు పోసిన రైతులకు నిరాశే మిగిలి ందని విమర్శించారు. అబద్దాలు ప్రచారం చేస్తూ మూడు జిల్లాల రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్యంపై పోరాటాలకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీతమ్మ సాగర్ బహుళ ప్రయో జనాల ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రాజెక్టే లేకుండా నీళ్ళు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 413 చెరువులకు సీతారామ ద్వారా సాగు నీరు అందించవచ్చు కానీ ప్రభుత్వం ఆచర ణలో విఫలమైందన్నారు. భద్రాద్రికొత్త గూడెం జిల్లాలో సమగ్రంగా సాగునీరు అందించే ప్రణాళిక ప్రభుత్వం ముందు పెడతామన్నారు. పాత డిపిఆర్ ప్రకారం కిన్నెరసాని, రోల్లపా డు,బయ్యారం చెరువుకు సాగు నీరు అంది ంచాలని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాటా ్లడుతూ అశ్వాపురం, బూర్గంపా డు,ములకల పల్లి, పాల్వంచ, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొ ండ, జూలూరుపాడు మండలాల రైతాంగం 18వ తేదీన జరిగే పర్యటనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్న వరపు సత్యనారాయణ, కె.బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బెదిరింపు ధోరణి సరికాదు

- ఏ హాని జరిగినా ఎమ్మెల్యే కూనం నేనిదే బాధ్యత
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి కోసం నిర్వహించిన డిపిఆర్ టెండర్లలో అవినీతి జరిగిందని సాక్షాదారులతో సహా నిరూపించినందుకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు బెదిరింపులకు దిగుతున్నాడని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీరామ ఫంక్ష న్ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిపిఆర్ టెండర్ లో జరుగుతు న్న అవినీతిపై తాను ప్రశ్నించినందుకు డిపిఆర్ టెండర్లు రద్దు అయ్యాయని స్పష్టం చేశారు. టెండర్ రద్దు కావడంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తనపై వ్యక్తిగతంగా దూషణలకు దిగు తూ తన స్థాయిని దిగజార్చుకున్నారని ఆరోపించారు. ఇకనుంచి వెంటబెడతామని ఊరుకునేది లేదని పరోక్షంగా ఎమ్మెల్యే హత్యా రాజకీయాలను ప్రోత్సహించే అనుమానం కలుగుతోందని అన్నారు. ప్రజాక్షేత్రంలో అవి నీతిపై ప్రశ్నిస్తే హత్యా రాజకీయాలు చేసా ్తమన్న విధంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లా డడం ఏ విధంగా సమంజసమో నియో జకవర్గ ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. గతంలో సైతం తనకు వ్యతిరేకంగా మాట్లాడిన కొంతమందిపై సెవెన్ ఇంక్లైన్, ఎయిట్ ఇంక్లైన్, నైన్ ఇంక్లైన్ ఏరియాలలో హత్యలు చేయించినట్లుగా చెప్పు కుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. కేవలం అవినీతి పై ప్రశ్నిస్తే దాడు లు చేస్తామని హత్యలు చేయిస్తామని బెదిరిం పు ధోరణిలో మాట్లాడితే భయపడేది లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో అవినీతిపై ప్రశ్నించే హక్కు ప్రతీ ఒక్కరికి ఉంటుందని గుర్తు చేశారు. ఒకవేళ తనకు ఎలాంటి ప్రాణ హాని జరిగినా అందుకు పూర్తి బాధ్యత ఎమ్మె ల్యే కూనంనేని సాంబశివరావు వహించాల్సి ఉంటుందని చెప్పారు. తాటాకు చప్పుళ్ళకు భయపడి పోరా టాలను మానుకొని ఉంటాం అనుకుంటే అది పొర పాటే అవుతుందని స్పష్టం చేశారు. కొత్త గూడెం నియోజక వర్గంలో జరిగే ప్రతీ అవి నీతిపై ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి ఉత్సాహంతో ఉద్యమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లి కార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలో త్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, భూక్యా శంకర్, సంపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాల్లో ఆందోళనలను జయప్రదం చేయండి



**మహబూబాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న కార్మిక వర్గానికి కనీస వేతనం అందించాలని డిమాం డ్ తో ఆగస్టు 20న జిల్లా కేంద్రాలలో జరుగు నిరసనలను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ఆగస్టు 20న ఆం దోళన కార్యక్రమం కరపత్రాన్ని నేడు తొర్రూర్ లో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ మన కు మంచి రోజులు వచ్చాయి, మన జీవితాలు మెరుగుపడతాయని చెప్పి దేశ జనాభాలో సగభాగం ఉన్న సంఘటిత, అసంఘటిత రం గాల కార్మికుల సమస్యలను గాలికి వదిలే సాడని అన్నారు. ఒక కార్మిక కుటుంబం 30 రోజులు జీవించటానికి కనీస వేతనం 39,0 00 కావాలని ప్రభుత్వ నివేదికలు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమ ర్శించారు. కార్పొరేట్, గుత్త పెట్టుబడిదారుల ఆదాయాలను పెంచే పనిలో ఉన్న మోడీ పేద,సామాన్య కార్మిక వర్గం రెక్కలు ముక్కలు చేసుకొని చెమటలు చిందిస్తుంటే వారి బాధలు పట్టించుకోవడం లేద అన్నారు. కనీస వేతనాల చట్టం అమలుచేసి కార్మిక వర్గాన్ని ఆకలి చావుల నుండి కాపాడాలని కోరారు. జంజి తరహా పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

టి యు సి ఐ తోరూర్ ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య, బవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షుడు మలికంటి వెంకన్న, గ్రామపం చాయతీ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షుడు పాటి యా బీకు, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షు డు బైరి శ్రీను నాయకులు వెంకట కృష్ణ,వ డ్లకొండ లక్ష్మయ్య,వెంకన్న, సతీష్, సంపత్ వెంక న్న,బాలు,ప్రభాకర్ తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా నుంచి టీఆర్పీలో భారీ చేరికలు



- టీఆర్పీకి పెరుగుతున్న ప్రజల మద్దతు. కొనసాగుతున్న చేరికలు
- జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న ఆధ్వర్యంలో చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, విశాలజ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)లో జగి త్యాల జిల్లా నుంచి భారీగా చేరికలు జరి గాయి. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్పీ సిద్ధాంతాలు, బీసీలకు రాజ్యాధికారం సాధించాలనే పార్టీ లక్ష్యాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా టీఆర్పీ అధ్యక్షుడు సాయిని పాపన్న ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో టీఆర్పీ చీఫ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న గారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీలకు రాజ కీయంగా సముచిత వాటా, రాజ్యాధికారం దక్కాలంటే ప్రజలంతా ఏకతాటిపైకి రావాల్సి న అవసరం ఉందన్నారు. టీఆర్పీని క్షేత్రస్థాయి ంలో మరింత బలోపేతం చేసేందుకు నాయ కులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. జగిత్యాల జిల్లాలో టీఆర్పీ కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకు తాజా చేరికలు నిదర్శనమని జిల్లా అధ్యక్షుడు సాయి ని పాపన్న అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా లో పార్టీని మరింత విస్తరించి, బీసీల రాజ్యా ధికార లక్ష్య సాధన కోసం శక్తివంచన లేకు ండా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో టీఆర్పీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ అన్నారు.

# యంగ్ ఇండియన్ బ్లడ్ డోనార్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహి ంచారు. క్లబ్ జాతీయ అధ్యక్షుడు జెబి బాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలు వురు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ ఎందరో రోడ్డు ప్రమాదాలకు గురవుతూ మరికొందరు ఆరోగ్య పరంగా రక్తదానం చేయమని అభ్యర్థించడం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల కోరిక మేరకు రక్త దానం శిబిరం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షుడు సంగం వెంకట పుల్లయ్య, లగడపాటి రమేశ్ చంద్, జిల్లా గౌరవ అధ్య క్షుడు వీరు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, జిల్లా కార్యదర్శులు రాజేష్, జుబ్బు, మొక్కల బాలు పాల్గొన్నారు. త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్, రైల్వే ఎస్ఐ అశోక్ రెడ్డి, డాక్టర్లు నాగరాజు, ప్రవీణ్, అఖిల్ తదితరులు శిబి రాన్ని సందర్శించారు. గ్రీన్ ఎర్త్ సొసైటీ చైర్మన్ రమేష్ రాథోడ్, కోనేరు పూర్ణ చందర్ రావు, కోనేరు సత్యనారాయణ, కార్పొరేటర్ రావి రాంబాబు, రామారావు, భరత్, నిర ంజన్ రెడ్డి, రంగనాథ్, ఎస్కే గౌస్ బాషా, ఖలీల్, ప్రసన్న రాయపాటి, చిదిరాల కమల, ఆర్. రమేష్, శ్రీరామ్, ఆసిఫ్, సోయాబ్, అమన్, రఘు, షణ్ముఖ్, శుభాని బాయ్, ధనుష్, జయశ్రీ, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు జయంతి వేడుకలు



**తొర్రూరు విశాలజ్యోతి:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లోదుగ్యాల శ్రీనివాసరావు చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియో జకవర్గ మాజీ శాసనసభ్యులు, కీర్తిశేషులు దుగ్యాల శ్రీనివాసరావు గారి 62వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక విశ్రాంతి భవన్‌లో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వెల్తూరి మల్లేశం, మిట్టకోల లక్ష్మణ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రామ సహాయం కిషోర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుగ్యాల శ్రీనివాసరావు గారు ప్రజలకు విశేష సేవల ందించడంతో పాటు ప్రతి వ్యక్తిని గుర్తుపట్టి ఆప్యాయంగా పలకరించే వారని అన్నారు. దుగ్యాల శ్రీనివాసరావు గారు పాత చెన్నూరు నియోజకవర్గంలో కేవలం 15 రోజుల్లోనే ప్రజల మన్ననలు పొంది ఎమ్మెల్యేగా విజయం సాధించారని తెలిపారు.

2006 నుంచి 2009 వరకు నెల్లికుదురు, నర్సింహులపేట, తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. దుగ్యాల శ్రీనివాస్ రావు గారి ఆశ యాలను కొనసాగిస్తూ, ఆయ న జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్న దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వెల్తూరి మల్లేశం, మిట్టకోల లక్ష్మణ్ తదితరులను ఈ సందర్భ ంగా రామ సహాయం కిషోర్ రెడ్డి అభినం దించారు.ఈ కార్యక్రమంలో ఎం.డి. అమీర్, సోమ హరిప్రసాద్, కృష్ణ, రవి, మంద యాక మల్లు, అశోక్ రెడ్డి, వినోద్ రెడ్డి, అంజన్నతో పాటు దుగ్యాల శ్రీనివాసరావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థాని క ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ జిల్లా, విశాలజ్యోతి:** హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభలో ఆత్మీయత, అనుబంధం వెల్లివిరిసింది. రక్షాబంధన్ సందర్భంగా వరంగల్ పార్లమెం ట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబ ంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ వేడుక సభా ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాఖీ కట్టి ముఖ్యమంత్రి గారికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా.కడియం కావ్య.. తెలంగా ణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తనకు అన్నగా అండగా నిలుస్తూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రంగాల్లో సహకారం అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. రక్షాబంధన్ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిగారు అమెరికా పర్యటనలో ఉండనున్న నేపథ్యంలో, పరకాల వేదికగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆయ నకు ముందుగానే రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన ఈ ఆత్మీయ దృశ్యం సభకు వచ్చిన ప్రజలు, కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ ఘట్టం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు



**తొర్రూరు, విశాలజ్యోతి:** తొర్రూరు మండలం తులస్య తండాలో ఎస్సై మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, సుమారు 300 లీటర్ల బెల్లం/చక్కెర మాష్‌ను ధ్వంసం చేశారు. గుడుంబా తయారీలో పాల్గొన్న ముగ్గురిని నిబంధనల ప్రకారం కేసు చేయనున్నారు. అనంతరం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, గుడుంబా, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు.

గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై సూచించారు.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మండల ప్రజావాణి

**నిర్వహణకు రైతు వేదికలను ఉపయోగించుకోవాలి**
**ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి**

**హైదరాబాద్, విశాలజ్యోతి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ సోమవారం నుంచి మొట్ట మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అవసరాన్ని బట్టి రైతు వేదికలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ఎంపీడీవోలకు ఒక ప్రకటనలో సూచించారు. రాష్ట్రంలో పలు మండలాలలో ఎంపీడీవో కార్యాలయాలలో తగినంత చోటు లేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి రైతు వేదికలలో మండల ప్రజావాణి నిర్వహణకు అనుమతించాలని కోరిన వెంటనే మంత్రి అందుకు సమ్మతిని తెలిపారని చిన్నారెడ్డి వివరించారు. ఈ నేపథ్యంలో మండల ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని అవసరమైన వారు రైతు వేదికలను మండల ప్రజావాణి కోసంఉపయోగించుకోవాలని చిన్నారెడ్డి పేర్కొ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మండ లాల ఎంపీడీవోలకు ఇటీవల ప్రజా భవన్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సూచి ంచిన విధంగా అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని దరఖాస్తుదారులకు అన్ని రకాల కనీస సౌకర్యాలు కల్పించాలని, మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించాలని చిన్నారెడ్డి పిలు పునిచ్చారు.



# ఉప్పు ఎక్కువగా తింటే శరీరంలో కాల్షియం లోపిస్తుందా

ఉప్పు మన రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా ఉండే పదార్థం. ఏ వంటలోనైనా ఉప్పు లేకపోతే అసలు రుచే ఉండదు. అందుకే 'అన్నేసి చూడు.. నన్నేసి చూడు' అని ఉప్పు గర్విస్తుందని పెద్దలు చెబుతుంటారు. ఉప్పు నాడీవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే ఈ ఉప్పును అధికంగా తింటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవడం ఆరోగ్యకరం. అధిక ఉప్పు వాడకం రక్తపోటును పెంచుతుంది. గుండె సమస్యలకు, కిడ్నీ సమస్యలకు దారితీస్తుంది. అంతేకాకుండా అధికంగా ఉప్పు తీసుకోవడంవల్ల శరీరంలో ఉన్న కాల్షియం మూత్రం ద్వారా ఎక్కువగా బయటకు వెళ్తుంది. దాంతో కాల్షియం లోపం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాల్షియం ఎముకలు, దంతాల బలానికి చాలా అవసరం. కాబట్టి ఉప్పు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కాల్షియం తగ్గి, ఎముకల బలహీనతకు దారితీస్తుంది. ఈ ఎముకల బలహీనత అనేది ముఖ్యంగా ఇప్పటికే కాల్షియం లోపం ఉన్నవారిలో, వృద్ధుల్లో, మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అయితే ఈ సమస్య ఉన్నవాళ్లు ఉప్పును పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. మితంగా తీసుకుంటే ఎలాంటి సమస్య ఉండదు. అదేవిధంగా పాలు, పెరుగు, ఆకుకూరలు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. సరైన ఆహార అలవాట్లు పాటిస్తే ఉప్పువల్ల వచ్చే కాల్షియం లోపాన్ని తగ్గించుకోవచ్చు.



# శ్రావణ మాసంలో నాన్‌వెజ్ ఎందుకు తినకూడదు

## ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్య కారణాలివే




శ్రావణ మాసంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఇళ్లలో వ్రతాలు, ఉపవాసాలతో ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తుంది. అయితే ఈ సమయంలో చాలామంది మాంసాహారానికి దూరంగా ఉంటారు. ఈ సంప్రదాయం వెనుక ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు ఆరోగ్యపరమైన కారణాలు కూడా ఉన్నాయని పండితులు చెబుతున్నారు.హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. శివుడు, పార్వతీ దేవి, విష్ణువులను ఆరాధిస్తూ భక్తులు ఈ నెలలో వివిధ పూజలు, వ్రతాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా సోమవారాల్లో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేస్తారు. శుక్రవారాల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. నాగ పంచమి, రక్షాబంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి ముఖ్యమైన పర్వదినాలు కూడా ఈ కాలంలోనే వస్తాయి.

**మాంసాహారానికి ఎందుకు దూరంగా ఉంటారు?**

శ్రావణ మాసంలో మాంసాహారం తీసుకోకపోవడానికి ప్రధానంగా రెండు కోణాలను ప్రస్తావిస్తారు. ఒకటి ఆధ్యాత్మిక విశ్వాసం, మరొకటి ఆహారపు అలవాట్లకు సంబంధించిన ఆరోగ్యపరమైన కారణాలు. శ్రావణ మాసాన్ని శివుడికి అంకితమైన పవిత్ర కాలంగా భావిస్తారు. ఈ సమయంలో పూజలు, వ్రతాలు, ధ్యానంపై ఏకాగ్రత కోసం సాత్విక ఆహారం తీసుకోవాలని సంప్రదాయాలు సూచిస్తాయి.ఆధ్యాత్మిక విశ్వాసాల ప్రకారం.. మాంసాహా రం తామసిక ఆహారంగా భావించి దూరంగా ఉంటారు. ఇది బద్ధకం, చంచలత్వం వంటి భావాలను పెంచుతుందని కొన్ని సంప్రదా యాలు చెబుతాయి. మాంసాహారాన్ని పక్కన పెట్టి కూరగాయలు, పండ్లు, పప్పులు, ధానా ్యలు వంటి తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని పండితులు చెబుతారు.మరోవైపు శ్రావణ మాసం సాధారణంగా వర్షాకాలంతో ముడిపడి ఉంటుంది. ఈ సమయంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణశక్తి చాలా బలహీనంగా ఉంటుం ది.మాంసాహారం అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇది కడుపులో ఇన్ఫెక్షన్లు, అజీర్తి సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల ఈ కాలంలో తేలికపాటి సాత్విక ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

**ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం**

శ్రావణ మాసంలో ఉపవాసాలు, వ్రతాలు చేయడం భక్తితో మాత్రమే కాకుండా మన ఆహారపు అలవాట్లను నియంత్రించుకోవడానికి కూడా ఒక అవకాశంగా భావించవచ్చు. తేలికైన, పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం, అధికంగా తినకుండా ఉం డటం, శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది.

అందుకే శ్రావణ మాసంలో మాంసాహారాన్ని మానేయడం అనేది చాలామందికి ఒక ఆధ్యా త్మిక నియమం, మరికొందరికి ఆహార నియ ంత్రణలో భాగం. ప్రాంతం, కుటుంబ సంప్రదాయం, వ్యక్తిగత విశ్వాసాలనుబట్టిఈ మారుతూ ఉంటాయి.

# రోజూ నాలుగు తులసి ఆకులు ఆరోగ్యానికి నిజంగా మేలు చేస్తాయా

తులసి మొక్క దాదాపు ప్రతి ఇంట్లోనూ కనిపిస్తుంది. ఆధ్యాత్మికంగానే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా తులసికి ప్రత్యేకమైన స్థానం ఉంది. తులసి ఆకులను ఎన్నో ఏళ్లుగా ఆయుర్వేదం, సంప్రదాయ వైద్య విధానాల్లో ఉపయోగిస్తున్నారు. అయితే ఉదయాన్నే పరగడుపున నాలుగు తులసి ఆకులు తింటే అన్ని వ్యాధులు నయమవుతాయని చెప్పడం శాస్త్రీయంగా సరైనది కాదు. కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండొచ్చు కానీ, తులసిని వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు.



**తులసిలో ఎలాంటి పోషకాలు ఉంటాయి?**

తులసి ఆకుల్లో విటమిన్లు, ఖనిజాలు, యూజినాల్ వంటి సహజ మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి కొంతమేర ఉపయోగపడవచ్చు. అయితే ఏదైనా అనారోగ్యానికి తులసిని మాత్రమే చికిత్సగా ఉపయోగించకూడదు.

**జీర్ణక్రియకు తులసి ఉపయోగపడుతుందా**

తులసిని సంప్రదాయంగా జీర్ణక్రియకు ఉపయో గిస్తారు. కొంతమందిలో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి చిన్నపాటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగించవచ్చు. అయితే మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తులసి మాత్రమే పూర్తిగా నయం చేస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.

**దగ్గు, జలుబు తగ్గుతాయా**

దగ్గు, జలుబు, శ్వాస సంబంధిత సమస్యల కోసం తులసిని ఆయుర్వేదంలో చాలాకాలంగా ఉపయోగిస్తున్నారు. తులసిలోని కొన్ని సహజ సమ్మేళనాలకు యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండొచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే తీవ్రమైన దగ్గు, ఆస్తమా లేదా శ్వాస సంబం ధిత ఇన్ఫెక్షన్లకు తులసి కషాయం లేదా ఆకులను వైద్య చికిత్సకు బదులుగా ఉపయోగించకూడదు.

**రోగనిరోధక శక్తిని పెంచుతుందా**

తులసిలో ఉండే సహజ మొక్కల సమ్మేళనాలు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడంలో సహాయపడవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అందువల్ల తులసిని సమతుల్యమైన ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. అయితే తులసి తింటే రోగనిరోధక శక్తి ఒక్కసారిగా పెరిగిపోతుందని చెప్పలేం.

**ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుందా**

తులసిని సంప్రదాయంగా ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగిస్తారు. కొన్ని పరిశోధనల్లో తులసి ఒత్తిడి, ఆందోళన లక్షణాలను తగ్గించడంలో కొంత ప్రయోజనం ఉండొచ్చని సూచనలు ఉన్నాయి. అయితే దీనిపై మరింత పరిశోధన అవసరం. తులసిని మితంగా ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిది.

**రోజూ నాలుగు తులసి ఆకులు తినవచ్చా?**

ఆరోగ్యంగా ఉన్నవారు సాధారణంగా ఆహారంలో భాగంగా కొద్దిమొత్తంలో తాజా తులసి ఆకులను తీసుకోవచ్చు.

అయితే రోజూ తప్పనిసరిగా నాలుగు తులసి ఆకులు తినాల నే వైద్య నియమం లేదు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉంటుంది. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, ఏదైనా అనారోగ్యానికి చికిత్స తీసుకుంటున్నవారు లేదా క్రమం తప్పకుండా మందులు వాడేవారు తులసిని ఔషధ మోతాదులో తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# కొబ్బరినీళ్లు వర్సెస్ ఓఆర్ఎస్ రెండింటి మధ్య

## తేడాలేమిటి ఏయే సందర్భాల్లో వేటిని తీసుకోవాలి

వేసవిలోనైనా, శరీరంలో నీరు తగ్గినప్పుడైనా చాలామంది కొబ్బరి నీళ్లను సహజమైన హైడ్రేషన్ డ్రింక్‌గా భావిస్తారు. అయితే విరేచనాలు, వాంతులు వంటి కారణాలతో శరీరం నుంచి నీరు, లవణాలు ఎక్కువగా కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లు సరిపోతాయా? లేక ఓఆర్ఎస్ తీసుకోవాలా ఈ రెండింటి ప్రయో జనాలు వేర్వేరుగా ఉంటాయని నిపుణుల సూచనలు చెబుతున్నాయి. కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ సి, సహజ చక్కెరలు, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. అందుకే సాధారణ రోజువారీ హైడ్రేషన్‌కు కొబ్బరి నీళ్లు మంచి ఎంపికగా ఉంటాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో, స్వల్ప వ్యాయామం తర్వాత లేదా ఆకలి తక్కువగా ఉన్నప్పుడు కొబ్బరి నీళ్లు శరీరానికి ద్రవాలను అందించడంలో సహాయపడతాయి. అయితే కొబ్బరి నీళ్లను ఓఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా భావించడం సరికాదు. కొబ్బరి నీళ్లలో పొటాషియం ఎక్కువగా ఉండగా, సోడియం పరిమాణం తక్కువగా ఉంటుంది. మరోవైపు ఓఆర్ఎస్‌లో సోడియం, గ్లూకోజ్, పొటాషియం, క్లోరైడ్, సిట్రేట్ వంటి ఎలక్ట్రోలైట్లు శాస్త్రీయంగా నిర్దిష్ట నిష్పత్తిలో ఉంటాయి. శరీరంలో నీరు, లవణాలు గణనీయంగా తగ్గినప్పుడు వేగంగా శోషణకు గురయ్యేందుకు ఓఆర్ఎస్‌ను ప్రత్యేకంగా రూపొందించారు.




**డీహైడ్రేషన్ ఉంటే..**

విరేచనాలు, వాంతులు, జ్వరం లేదా అధికంగా చెమట పట్టడం వంటి పరిస్థితుల్లో శరీరం నుంచి నీటితోపాటు ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు కూడా బయటకు వెళ్తాయి. ముఖ్యంగా విరేచనాలు, వాంతుల కారణంగా ఏర్పడే స్వల్ప నుంచి మోస్తరు డీహైడ్రేషన్‌లో ఓఆర్ఎస్ కీలకంగా పనిచేస్తుంది. ఇందులోని సోడియం-గ్లూకోజ్ కలయిక పేగుల్లో నీటి శోషణను మెరుగుపరచి శరీరంలో కోల్పోయిన ద్రవాలను తిరిగి భర్తీ చేయడంలో సహాయపడుతుంది. విరేచనాల సమయంలో కొబ్బరి నీళ్లు మాత్రమే తాగడం ద్వారా కోల్పోయిన నీరు, ఎలక్ట్రోలైట్లను పూర్తిగా భర్తీ చేయలేరు. అందువల్ల ఇలాంటి సందర్భాల్లో ఓఆర్ఎస్‌నే ప్రధానంగా ఉపయోగించాలి. ఆహార విషబాధ లేదా వాంతులతో అధికంగా ద్రవాలు కోల్పోయినప్పుడు కూడా ఓఆర్ఎస్ ఉపయోగపడుతుంది. తీవ్రమైన డీహైడ్రేషన్‌ను నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రం అవుతాయి. అయితే ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి రోజువారీ ద్రవ అవసరాలను తీర్చుకోవడానికి కొబ్బరి నీళ్లు ఉపయోగపడతాయి. సహజమైన రుచి ఉండటం, పొటాషియం వంటి ఖనిజాలు లభించడం వల్ల చాలామందికి ఇది సులభంగా తాగగలిగే హైడ్రేషన్ డ్రింక్‌గా ఉంటుంది. స్వల్ప వ్యాయామం తర్వాత లేదా ఎండలో ఎక్కువసేపు ఉన్నప్పుడు కూడా కొబ్బరి నీళ్లు ఉపయోగకరంగా ఉంటాయి.


**ప్యాకేజ్డ్ కొబ్బరి నీళ్లు వద్దు..**

కొబ్బరి నీళ్ల విషయంలో పరిమాణంతో పాటు వాటి నాణ్యతను కూడా గమనించాలి. తాజా కొబ్బరి నీళ్లతో పోలిస్తే కొన్ని ప్యాకేజ్డ్ ఉత్పత్తుల్లో ఖనిజాల పరిమాణం తక్కువగా ఉంటుంది. అలాగే నిల్వ కాలం పెంచేందుకు కొన్ని ఉత్పత్తుల్లో అదనపు చక్కెరలు లేదా ఇతర పదార్థాలు ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల వీలైనప్పుడు తాజా కొబ్బరి నీళ్లను ఎంచుకోవడం మంచిది. అయితే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లను జాగ్రత్తగా తీసుకోవాలి. కిడ్నీ వ్యాధి, దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలు, రక్తంలో పొటాషియం అధికంగా ఉండటం లేదా పొటాషియం తీసుకోవడంపై పరిమితులు ఉన్నవారు వైద్యుల సూచన లేకుండా ఎక్కువగా కొబ్బరి నీళ్లు తీసుకోవడం మంచిది కాదు. సాధారణ హైడ్రేషన్ కోసం కొబ్బరి నీళ్లు ఉపయోగపడతాయి. కానీ విరేచనాలు, వాంతులు లేదా ఇతర కారణాలతో శరీరంలో నీరు, లవణాలు గణనీయంగా తగ్గినప్పుడు కొబ్బరి నీళ్లు ఓఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం కావు. అలాంటి సందర్భాల్లో సరైన మోతాదులో ఓఆర్ఎస్ ను తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ద్రవాలు, ఎలక్ట్రోలైట్లను సమర్థంగా భర్తీ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# యువతలో పెరుగుతున్న హెపటైటిస్ ముప్పు

## ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు

చాలా మందికి కాలేయ వ్యాధి అంటే వయసు పైబడిన వారిలో లేదా అధికంగా మద్యం సేవించే వారిలో వచ్చే సమస్యగా భావిస్తారు. అయితే ప్రస్తుతం 20, 30 ఏళ్ల వయసులో ఉన్న యువతలోనూ ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకుండానే కాలేయం దెబ్బతింటున్న ఘటనలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కువగా నిర్లక్ష్యం చేస్తున్న కారణాల్లో వైరల్ హెపటైటిస్ ఒకటి. హెపటైటిస్‌ను చాలా వరకు నివారించవచ్చు. అలాగే అనేక సందర్భాల్లో సమర్థవంతంగా చికిత్స చేయవచ్చు. అయినప్పటికీ ఇది ఇప్పటికీ ప్రధాన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. కాలేయం ఎంతో దృఢమైన అవయవం. గణనీయమైన స్థాయిలో నష్టం జరిగినప్పటికీ కొంతకాలం వరకు సాధారణంగానే పనిచేస్తుంది. అందువల్ల హెపటైటిస్ అనేక సంవత్సరాల పాటు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే కొనసాగుతుంది.



**చాలా మందికి తెలియదు..**

దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా హెపటైటిస్ సి ఉన్న చాలామందికి తమకు ఇన్ఫెక్షన్ ఉన్న విషయం తెలియకుండానే ఉంటుంది. కాలేయ వ్యాధి ముదిరి సిరోసిస్ లేదా చివరకు కాలేయ క్యాన్సర్‌కు చేరుకున్న తర్వాతే సమస్య బయటపడే పరిస్థితులు ఉంటాయి. కామెర్లు, పొత్తికడుపు వాపు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపించే సమయానికి కాలేయానికి గణనీయమైన, కొన్ని సందర్భాల్లో తిరిగి సరిచేయలేని నష్టం అప్పటికే జరిగి ఉంటుంది. దేశంలో దీర్ఘకాలిక కాలేయ వ్యాధులకు హెపటైటిస్ బి, హెపటైటిస్ సి ముఖ్యమైన కారణాలుగా ఉన్నాయి. హెపటైటిస్ బి ప్రధానంగా ఇన్ఫెక్షన్ ఉన్న తల్లి నుంచి బిడ్డకు పుట్టిన సమయంలో సంక్రమిస్తుంది. రక్షణ లేని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, ఇన్ఫెక్షన్ ఉన్న రక్తంతో సంబంధం ఏర్పడటం ద్వారా కూడా వైరస్ వ్యాప్తి చెందుతుంది.

**ఎలా వ్యాపిస్తుంది..**

హెపటైటిస్ సి ప్రధానంగా ఇన్ఫెక్షన్ ఉన్న రక్తం ద్వారా వ్యాపిస్తుంది. సురక్షితం కాని ఇంజెక్షన్లు, సరిగా శుభ్రపరచని వైద్య లేదా సౌందర్య పరికరాలు, సాధారణ రక్త పరీక్షలు అందుబాటులోకి రాకముందు చేయించుకున్న రక్త మార్పిడులు ఇందుకు కారణం అవుతాయి. పరిశుభ్రత లేని పరిస్థితుల్లో టాటూలు లేదా శరీర భాగాలకు పియర్సింగ్ చేయించుకునే యువత, ఆరోగ్య రంగంలో పనిచేసే వారు, ఒకరి కంటే ఎక్కువ మంది లైంగిక భాగస్వాములు ఉన్నవారు, మత్తు పదార్థాలను ఇంజెక్షన్ల ద్వారా తీసుకునేవారు హెపటైటిస్ బి, సి ముప్పును ఎదుర్కొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది. హెపటైటిస్‌ను గుర్తించడంలో ప్రధాన సవాలు ప్రారంభ దశలో కనిపించే లక్షణాలు చాలా సాధారణంగా ఉండటమే. స్వల్ప అలసట, ఆకలి తగ్గడం, అప్పుడప్పుడు వికారం లేదా సాధారణ ఆరోగ్య పరీక్షల్లో కాలేయ ఎంజైమ్‌లు కొద్దిగా పెరగడం వంటి మార్పులను చాలామంది పెద్దగా పట్టించుకోరు. వీటిని ఒత్తిడి, జీవనశైలి లేదా ఇతర సాధారణ కారణాలకు ఆపాదిస్తారు.

**టీకా ఉందా..?**

సాధారణ కాలేయ పనితీరు పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నంత మాత్రాన దీర్ఘకాలిక హెపటైటిస్ లేదని పూర్తిగా నిర్ధారించలేం. అందువల్ల ముప్పు ఉన్నవారు కేవలం సాధారణ రక్త పరీక్షలపై ఆధారపడకుండా హెపటైటిస్ బి, హెపటైటిస్ సి కోసం ప్రత్యేక పరీక్షలు చేయించుకోవడం అవసరం. హెపటైటిస్ కారణంగా జరిగే కాలేయ నష్టాన్ని చాలా వరకు నివారించవచ్చు. హెపటైటిస్ బికి టీకా అందుబాటులో ఉంది. ఇది దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే హెపటైటిస్ బి టీకా ఇవ్వడం చాలా ముఖ్యమైంది. ఇంతవరకు టీకా తీసుకోని పెద్దలు కూడా, ముఖ్యంగా అధిక ముప్పు ఉన్నవారు, వైద్యుల సలహాతో టీకా తీసుకోవడాన్ని పరిగణించాలి. . కాలేయంలో వాపును తగ్గించడంతోపాటు సిరోసిస్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

# మమతా బెనర్జీ సన్నిహితుడి అనుమానాస్పద మృతి



**బంగాల్ :** బంగాల్ అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్, ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ౹వీజ నేత ఆశిష్ బెనర్జీ ఆత్మహత్య చేసుకున్నారు. మమతాబెనర్జీకి అత్యంత నమ్మకస్తుడిగా పేరున్న ఆశిష్ బెనర్జీ, బీర్‌భూమ్ జిల్లాలోని రాంపూర్హత్ పార్టీ కార్యాలయంలో ఉరికి వేలాడుతూ విగతజీవిగా కనిపించారు. తన నివాసానికి చేరువలోనే ఉన్న ఆ టీఎంసీ పార్టీ కార్యాలయంలో ఆశిష్‌బెనర్జీ రాసిన ఆత్మహత్య లేఖ కూడా లభించింది. ఈ ఆత్మహత్య లేఖలో పదవిలో ఉన్నప్పుడు తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారని బెనర్జీ పేర్కొన్నట్లు, అలాగే రాజకీయా ల్లోకి రావడం పట్ల విచారం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని బీర్‌భూమ్ పోలీసులు ధ్రువీకరించారు. అర్ధరాత్రి వరకు ఆయన బాగానే ఉన్నారన్న కుటుంబసభ్యులు ఉదయం స్థానికంగా జాతీయజెండా కూడా ఎగరవేశారని బెనర్జీ కుటుంబసభ్యులు తెలిపా రు. అర్ధరాత్రి వరకు ఆయన బాగానే ఉన్నారని, అప్పటిదాకా అందరితో మాట్లాడారని బెనర్జీ కుటుంబస భ్యులు చెప్పారు. ఉదయం నిద్రలేచిన తర్వాత ఆయన గదిలో లేరని, పార్టీ కార్యాలయానికి వెళ్లి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న రాంపూర్హత్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. తృణమూల్ నేత మృతి విషయం తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. డిప్యూటీ స్పీకర్‌గా విధులుకాగా, ఆశిష్ బెనర్జీ రాంపూర్హాట్ నియోజ కవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా రు. 2001 నుంచి 2026 వరకు 25 ఏళ్లపాటు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. బంగాల్ విద్యా, వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారు. 2021లో రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా విధులు నిర్వర్తించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేత ధ్రువ్ సాహా చేతిలో 24,000కు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.బెనర్జీ మృతిపై అనేక అనుమానాలు!అయితే ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత బెనర్జీ క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా చురుకుగా కనిపించలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బలమైన నాయకుడు అనుబ్రత మండల్ ఉన్న సమయంలో బీర్భూమ్‌లో బెనర్జీ ప్రముఖ టీఎంసీ నాయకుడిగా ఉండేవారు. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఓడిపోయి 15 ఏళ్ల పాలన ముగిసిన తర్వాత బంగాల్ రాజకీయ ముఖచిత్రం గణనీయంగా మారిన తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటికే అనేక మంది మాజీ టీఎంసీ శాసనస భ్యులు, నాయకులు అవినీతికి సంబంధించిన విచారణలు, అరెస్టులను ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే బెనర్జీ మరణించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. బెనర్జీ ఆత్మహత్య చేసుకున్నారా? ఒకవేళ చేసుకుంటే ఆ తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏమిటనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయన మరణానికి దారితీసిన కచ్చితమైన పరిస్థితులు ఇంకా తెలియరాలేదని తెలిపారు. పోస్ట్‌మార్టం నివేదిక, లభించిన లేఖలోని వివరాలు ఆయన మరణానికి సంబంధించిన పరిస్థితులపై మరింత స్పష్టతనిస్తాయని భావిస్తున్నారు.

# పాల ఉత్పత్తుల కల్తీపై యూపీ సర్కార్ కఠిన చర్యలు



**ఉత్తర ప్రదేశ్:** ప్రజారోగ్యాన్ని కాపాడే దిశగా యూపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పాలు, పాల ఉత్పత్తుల కల్తీకి పాల్పడే సంస్థలను మూసేసి, వాటి లైసెన్స్ రద్దు చేసేందుకు నిర్ణయించింది. ఆహార నాణ్యత నిబంధనలపై ఇటీవల ఎఫ్ఎస్‌డీఏ ఆదేశాలకు అదనంగా మరిన్ని కఠిన చర్యలు తీసుకునేందుకు యోగి సర్కారు నిర్ణయించింది. గతంలో కల్తీ ఉదంతాలు బయటపడిన సందర్భాల్లో ఆయా సంస్థల్లోని శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించేవారు. కేసులు నమోదు చేసేవారు. ఇందుకు అదనంగా ఇకపై పాలు, పాల ఉత్పత్తుల్లో హానికారక పదార్థాలు, నిషేధిత కొవ్వు పదార్థాలు ఉన్నట్టు ఆరోపణలు వస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 సెక్షన్ 34 ప్రకారం సంబంధిత తయారీ యూనిట్‌లో తక్షణం కార్యకలాపాలను నిలిపివేస్తారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదు. ఆయా కేంద్రాల్లోని డెయిరీ ఉత్పత్తులు అన్నిటినీ సీజ్ చేస్తారు.ఇక కల్తీ జరిగినట్టు, హానికారక పదార్థాలు ఉన్నట్టు నిర్ధారణ అయితే నిబంధనల ఉల్లంఘించిన సంస్థల లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు ఆ బ్రాండ్ ఉత్పత్తుల విక్రయాలపై రాష్ట్రవ్యాప్త నిషేధం విధిస్తారు. పాల విక్రయాలు, పాల ఉత్పత్తుల నాణ్యత కచ్చితంగా నిబంధనలకు

# ఎల్పీజీ ఉత్పత్తి పెంచండి.. చమురు కంపెనీలకు టార్గెట్ విధించిన కేంద్రం



**న్యూ ఢిల్లీ :** ఇరాన్ యుద్ధం కారణంగా దేశంలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. గృహ, ఎల్పీజీ వాణిజ్య సిలిండర్లు లభించడం కష్టమైపోయింది. బ్లాక్ మార్కెట్‌లో డబుల్, ట్రిపుల్ రేట్లు పెట్టి కొనాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు దేశంలోని చమురు ఉత్పత్తి, రిఫైనరీ సంస్థలకు ఈ నెల 13న కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని ఆదేశించింది. రోజుకు 63,810 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాలని దేశంలోని 21 రిఫైనరీలను ఆదేశించింది. ఈ టార్గెట్ చాలా పెద్దది.గత మార్చితో ముగిసిన 2026 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎల్పీజీ ఉత్పత్తికి ఇది రెట్టింపుకంటే ఎక్కువ. అలాగే, ప్రస్తుతం దేశంలో ఒక రోజు వినియోగమవుతున్న గ్యాస్‌లో 70 శాతం. అయితే, ఇది ఇప్పటికిప్పుడే సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రస్తుతం విదేశాల నుంచి చమురు సరఫరా తగినంతగా లేకపోవడే ఇందుకు కారణం. కొద్ది రోజులుగా హోర్ముజ్ జలసంధి మూసి ఉండటంతో గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ముడి చమురు భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో తగినంత చమురు దిగుమతి జరిగితే, రిఫైనరీ కంపెనీలు ఈ టార్గెట్‌ను అందుకుంటాయి. దేశంలో ఉన్న రిఫైనరీ కంపెనీలలో 18 రిఫైనరీలు ప్రభుత్వం రంగ సంస్థలే.

# 'సీఎం హత్యకు రెడీ' అంటూ ప్రకటించిన వ్యక్తి అరెస్ట్

**గౌహతి, ఆగస్టు16:** తనకు కోటి రూపాయిలు ఇస్తే.. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను హత్య చేస్తానని.. అందుకు తన సెల్ నంబర్‌ను సంప్రదించాలంటూ ప్రకటన చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి తండ్రి, సోదరుడితోపాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేశామని అస్సాం పోలీసులు వెల్లడించారు. మోరిగావ్ జిల్లాలో శనివారం రాత్రి ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. సీఎం శర్మ హత్యకు సోషల్ మీడియాలో ప్రకటించిన సెల్ నంబర్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేపట్టినట్లు వారు వివరించారు. దీనిపై విచారణ చేపట్టగా.. ఆ నంబర్ అబ్దుల్ ముతాలేబ్ పేరు మీద ఉందని అన్నారు. అతడు వృత్తిరీత్యా టైలర్‌గా జీవనంగా సాగిస్తున్నారని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని గౌహాటిలోని ఖానాపారాలో శుక్రవారం సీఎం హిమంత బిశ్వ శర్మ రాష్ట్ర





ప్రజలను ఉద్దేశించి మీడియాలో లైవ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా అస్సాం సీఎంను తాను హత్య చేస్తానని ప్రకటించాడు. అందుకు కోటి రూపాయిలు ఇస్తే ఆ పని చేస్తానని వెల్లడించారు. అందుకు తన సెల్ నంబర్ సంప్రదించాలని సోషల్ మీడియాలో ప్రకటించాడు. అదే సమయంలో పాకిస్థాన్‌ను అనుకూలంగా.. భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశాడు. దీంతో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది.దాంతో భూరగావ్ పోలీసులు రంగంలోకి దిగి.. విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో సెల్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి.. అబ్దుల్ ముతాలేబ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం అతడి తండ్రి, సోదరుడితోపాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారందరిని పోలీసులు విచారిస్తున్నారు. ఈ ప్రకటన అబ్దుల్ ముతాలేబ్ ఒక్కరే చేశారా? లేకుంటే.. దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో వచ్చిన బెదిరింపు ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంలేకుంటే.. దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే దని పోలీసులు చెప్పారు. ఆ కేసుకు సంబంధించి అందుబా టులో ఉన్న డిజిటల్ ఆధారాలను కూడా పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.

# మాజీ ప్రధాని వాజ్ పేయీకి నివాళులు అర్పించిన ముర్ము, మోదీ



**న్యూ ఢిల్లీ :** భారత మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ వర్ధంతి సందర్భంగా దిల్లీలో ని 'సదైవ్ అటల్' (వాజ్‌పేయీ స్మారక చిహ్నం) వద్ద ఆదివారం ఉదయం పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులు అర్పించారు. ఆ కార్య క్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమం త్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృ ష్ణన్‌తో సహా పలువురు ప్రముఖులు పాల్గొని మాజీ ప్రధానికి అంజలి ఘటించారు. 'జీవితం మొత్తం దేశ సేవకై అంకితం చేసిన గొప్పనేత'2018లో ఇదే రోజున తుదిశ్వాస విడిచిన వాజ్‌పేయీని ఈ సందర్భంగా మోదీ స్మరించుకున్నారు. వాజ్‌పేయీ ఒక అసాధారణ రాజనీతిజ్ఞుడు అని అభివర్ణించారు. ఆయన దార్శనికత, నాయకత్వం, సుపరిపాలన, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. "అటల్ బిహారీ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారు. ఆయన మాటలు, కృషి తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. ఆయన నాయకత్వం మన దేశాన్ని బలోపేతం చేసింది. సుపరిపాలన, ప్రజా సంక్షేమంపై ఆయనకున్న శ్రద్ధ మనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుంది" అని మోదీ ఎక్స్?పోస్టులో పేర్కొన్నారు.కార్గిల్ యుద్ధంతో దేశ శక్తిని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన నేతమరోవైపు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా వాజ్‌పేయికి ఘన నివాళు లర్పించారు. దేశ సేవకోసం తన జీవితాన్ని అంకితం చేసిన దేశభక్తుడిగా, రాజకీయవేత్తగా వాజ్?పేయీని గుర్తుచేసుకున్నారు. "మాజీ ప్రధానమంత్రి, బీజేపీ వ్యవస్థాపకుడు, భారతరత్న, పూజ్య అటల్ బిహారీ వాజ్‌పేయి గారి వర్ధంతి సందర్భంగా, ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను. వాజ్?పేయీ తన జీవితంలోని ప్రతి క్షణాన్ని దేశ సేవకు అంకితం చేసిన అత్యద్భుతమైన దేశభక్త రాజకీయవేత్త. అణు పరీక్షలు, కార్గిల్ యుద్ధం ద్వారా భారతదేశ శక్తిని యావత్ ప్రపంచానికి చాటిచెప్పారు. అలాగే, విలువలతో కూడిన రాజకీ యాలు అంత్యోదయ, సుపరి పాలన అనే ఆశయాలను తొలిసారిగా క్షేత్రస్థాయికి తీసు కువచ్చారు. ఆయన మహో న్నత వ్యక్తిత్వం, నాయకత్వం ప్రతి బీజేపీ కార్యకర్తను దేశ నిర్మాణం వైపు ఎల్లకాలం ప్రేరేపిస్తూనే ఉంటాయి" అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. కా గా, ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ముఖ్యమ ంత్రి రేఖా గుప్తా వాజ్‌పేయీకి నివాళులర్పిం చేందుకు 'సదైవ్ అటల్' వద్ద హాజర య్యారు. మూడుసార్లు ప్రధానమంత్రిగా సేవలువాక్చా తుర్యం, పార్లమెంటరీ సేవ, రాజనీతిజ్ఞతకు ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా పార్టీ(బీజేపీ) వ్యవస్థాపక నాయకుల్లో ఒకరు. పార్టీ రాజకీయ ప్రస్థానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో, మౌలిక సదుపా యాలు, దౌత్యం, ఆర్థిక విధానం, జాతీయ భద్రత వంటి రంగాల్లో భారతదేశం అనేక రంగాల్లో పరిణామాం చెందింది. వాజ్‌పేయీ మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా పనిచేశారు. 1996లో ఆయన తొలిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టగా, అది కేవలం 13 రోజులు మాత్రమే కొనసాగింది. ఆయన 1998 నుంచి 1999 వరకు 11 నెలల పాటు, ఆ తర్వాత 1999 నుంచి 2004 వరకు పూర్తి ఐదేళ్ల పాటు ప్రధానమంత్రిగా పనిచేశారు. వాజ్‌పేయీ ఒక ప్రముఖ హిందీ కవి కూడా. ఆయన తన పార్లమెంటరీ జీవితం, ప్రజా జీవితం కారణంగా రాజకీయ వర్గాలకు అతీతంగా విస్తృతంగా గౌరవం పొందారు. ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, 2015లో భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను ఆయనకు ప్రదానం చేశారు. కాగా, వాజ్‌పేయి 93 ఏళ్ల వయసులో 2018 ఆగస్టు 16న కన్నుమూశారు. ఆయన జీవితం, రాజకీయ సేవ, వారసత్వాన్ని స్మరించుకునే సందర్భంగా ఏటా ఆయన వర్ధంతిని పాటిస్తారు.

# వందేమాతరం ఆలాపనపై వివాదం.. సోనియా గాంధీపై పోలీసులకు ఫిర్యాదు




**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం ఆలాపనను ఎంపీ సోనియా గాంధీ అడ్డుకున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం కర్ణాటకలోని బీజేపీ నేతలు సీనియర్ నేత సోనియా గాంధీపై ఫిర్యాదు చేశారు. ఉర్వా పోలీస్ స్టేషన్‌లో కంప్లెయింట్ ఇచ్చారు.పంద్రాగస్టు వేడుకల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతల తీరు జాతీయ గేయాన్ని అవమానించినట్టుగా ఉందని బీజేపీ ఆరోపిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా వైరల్‌గా మారింది. జాతీయ గేయం ఆలాపన సందర్భంగా ఖర్గే, సోనియా గాంధీలు అసౌకర్యంగా ఉన్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుల తీరు దురదృష్టకరమని బీజేపీ నేత షహనవాజ్ హుస్సేన్ అన్నారు. గేయ ఆలాపనకు అడ్డుపడే ప్రయత్నం జరిగినట్టు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నాయకత్వం కావాలనే జాతీయ గేయాన్ని అవమానించిందని ఢిల్లీ మంత్రి కపిల్ మిశ్రా ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ తోసిపుచ్చింది. ఆలా పన సజావుగా సాగుతోందా? లేదా? అనే విషయాన్ని సోనియా గాంధీ చెక్ చేశారని కాంగ్రెస్ నేత లు చెబుతున్నారు. బీజేపీ ఫిర్యాదు నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య వివాదం మరింత ముదిరింది.

# ఒమన్ చర్చలు వేరు.. హోర్ముజ్ తెరవడం వేరు

**టెహ్రాన్, ఆగస్టు 16:**




ఒమన్‌తో ఇరాన్ జరుపుతున్న చర్చలు కేవలం సాంకేతికపరమైన నావిగేషన్ మార్గాల ఖరారు కోసమేనని, హోర్ముజ్ జలసంధిని తెరవడానికి దీనికి సంబంధం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టం చేశారు. గతంలో ఉపయోగించిన సముద్ర రవాణా మార్గాలు ప్రస్తుతం పనిచేయడం లేదని, అందువల్ల నౌకల రాకపోకల కోసం తాత్కాలికంగా కొత్త రూట్‌ను డిజైన్ చేస్తున్నామని అరాగ్చీ తెలిపారు.ఒమన్‌తో జరుగుతున్న సంప్రదింపులు కేవలం నౌకల రాకపోకల కోసం మార్గాన్ని కేటాయించే సాంకేతిక చర్చలు మాత్రమే.. కొత్త సముద్ర మార్గాన్ని ఏర్పాటు చేసినంత మాత్రాన హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరిచినట్లు కాదు. అమెరికా తనపై ఉన్న నిర్దిష్ఠ నిబంధనలు/షరతులను నెరవేర్చినప్పుడు మాత్రమే ఈ కీలక జలసంధి ద్వారా నౌకల రాకపోకలను పునఃప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తామని అరాగ్చీ స్పష్టం చేశారు.

# ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా



**న్యూ ఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన డీలిమిటేషన్ అనుబంధ బిల్లుకు మద్దతు ఇవ్వాలని ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తిపై కాంగ్రెస్ స్పందించింది. ఈ విజ్ఞప్తిని ఒక నాటకంగా అభివర్ణించింది. మోదీ ఏకైక అజెండా మహిళా రిజర్వేషన్ కాదని, తనను తాను కాపాడుకోవడమేనని ఎద్దేవా చేసింది. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి నీతులు చెప్పడం మానేసి 2029 ఎన్నికల్లో ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్య ఆధారంగానే మహిళా రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని డిమా ండ్ చేసింది. ఈ మేరకు మీడియా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు."1993లో 73, 74వ రాజ్యాంగ సవరణ బిల్లులు ఆమోదం పొందా యి. తద్వారా పంచాయతీలు, జిల్లా పరిషత్‌లు, బ్లాక్ పంచాయతీలు, మున్సిపాలిటీలలో మహి ళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు దక్కాయి. రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్ల కోసం కృషి చేశారు. రాజ్యాంగంలో ఈ నిబం ధనలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. 2023 సెప్టెంబర్‌లో పార్లమెంట్‌లో 'నారీ శక్తి వందన్ అధినియం-2023' బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గట్టిగా డిమాండ్ చేశారు. లోక్‌సభలోని 543 మంది సభ్యుల సంఖ్య ఆధారంగా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పదేపదే కోరుతున్నాయి. ఈ లెక్కన నారీమణులకు 182 సీట్లు కేటాయించాల్సి ఉంటుంది. ఎర్రకోట నుంచి పదేపదే నీతులు బోధించడం, నాటకాలు ఆడడం ప్రధాని మోదీ మానుకోవాలి. 2029లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత లోక్‌సభ ఎంపీల సంఖ్య ఆధారంగా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలి."-- జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిమహిళా రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడానికే మోదీ ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. వర్షాకాల సమావేశాల్లో కూడా డీలిమిటేషన్‌తో కూడిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టలేకపోయిందని విమర్శించారు. మోదీ ప్రభుత్వానికి మూడింట రెండొంతుల మెజారిటీ లేదని, భవిష్యత్తులో కూడా అది రాదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

నరేంద్ర మోదీ దౌత్యంపై లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలను జైరాం రమేశ్ సమర్థించారు. "నేను దీనిని అవమానంగా చూడను. ఇప్పుడు దౌత్యం ఎక్కడ ఉంది? ఇప్పుడు హగ్లోమసీ (అందరినీ కౌగిలించుకోవడం) ఉంది. విదేశీ నాయకులు మోదీకి మంచి స్నేహితులని చూపించడం, చిన్న దేశాలను అవార్డులు, పతకాలు ఇవ్వమని అడుగుతారు. ఇది మన విదేశాంగ విధానానికి మంచిది కాదు. ఇది దేశాన్ని బలహీనపర్చింది. ఇక వ్యక్తులను అప్రతిష్టపాల్జేసే విషయంలో ప్రధానికి ఎవరూ సాటి లేరు. ప్రధానిని ఎవరైనా ప్రశ్నించినా లేదా విమర్శించినా ఆయన బాధితుడిగా మారి రాజకీయాలు చేస్తారు. ఆయన ఇతరులను ప్రశ్నిస్తారు. జోకులు వేస్తారు. అవమానకరమైన మాటలు ఉపయో గిస్తారు. కానీ ఎవరైనా ఆయన్ని ప్రశ్నిస్తే మా త్రం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తారు" అని జైరా ం రమేశ్ పేర్కొన్నారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.